# భాగం 2 :

# నరావతారం తరువాత ఆయన దైవత్వం

దేవుని కుమారుడు తండ్రియైన దేవుని యొక్క జ్ఞానముగాను, శక్తిగాను వివరింపబడిన సంగతిని మనం చూచాం. మన వింతైన విశ్వం, పదార్థ సంబంధమైన మూలపదార్థాలతో కూడినదైయుండి, దేవుని యొక్క జ్ఞానమును శక్తియు బయలుపరచే సెట్టింగైయుంది.

బ్రహ్మాండమైన దేవుని చేతి పనిలో "భూమి" అని పిలువబడే చిన్న గ్రహమైన మన నివాసం సూర్య కుటుంబంలో ఒక చిన్న గ్రహం. కొలతలేని ఆకాశ మహా విశాలం యొక్క లెక్కలేనన్ని నక్షత్రరాసులలో (ఆ సూర్య కుటుంబం) ఒక భాగమైయుంది. నరుడనే – దేవుని స్వరూపియగు జీవికి నివాసయోగ్యంగా దేవునిచే నిర్మించబడింది.

దేవుని యొక్క అక్కరను, మానవ చరిత్రలో ఆయన జోక్యానికిని దైవ/మానవ బాంధవ్యమే ఆధారమయ్యిందనడానికి సందేహం లేదు. ఏదియెలాగున్నా, బైబిల్లో ఉన్న అతి ప్రత్యేకమైన రికార్డు లేకున్నట్టయితే, మనతో ఆయనకున్న సన్నిహిత బాంధవ్యం యొక్క మేర, మరియు దాని విధానం ఊహించ గలిగేవారము కాదు. మానవ సృష్టిలో తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు చురుకుగా ఉన్నట్టు లేఖనాల్లోనుండి మనం తీర్మానానికి రావచ్చు. దేవునితో నరుడు సరియైన బాంధవ్యంలో నిలిచియుండలేక పోయినట్టును అవిధేయతవలన దైవత్వము, మానవత్వం విడిపోయి నట్టును లేఖనాల్లో మనం కనుగొంటాం.

మన ప్రయాసవలన దేవునికిని మనకును ఉన్న ఎడబాటును ఏకం చేయలేం; దేవుడు పవిత్రమైన తన స్వభావంవలన, దోషభరితమైన పాపపు స్థితిలో మనలను అంగీకరించ లేకపోయాడు. ఎన్నడైనా సమాధానపరచబడడం సాధ్యం కావాలంటే, దేవుడు మూడు ప్రత్యేకమైన మార్గాల్లో కార్యాన్ని ప్రారంభించాలి. నరునికిని తనకును మధ్య ఉన్న అగాధానికి ఆయనే వంతెన నిర్మించవలసినవాడై ఉన్నాడు. రెండవది, ఆ బ్రిడ్జ్ (వంతెన) గుండా మనం ఆయన యొద్దకు చేరే సాధనాన్ని ఆయన ఏర్పరచాలి. మూడవది, మనకు బలాన్ని, అంతర్ దృష్టిని, యోగ్యతలను, విజయవంతంగా దాటగల సామర్థ్యానికి మార్గదర్శకత్వాన్ని ఆయన యిస్తూ ఉండాలి.

దేవునికిని మనకును మధ్యనున్న ఖాళీని ఎవరి రక్తం కలుపుతుందో, యేసు క్రీస్తు అను ఆ వ్యక్తియందు మన పక్షంగా దేవుని యొక్క "వ్యక్తిగతమైన" జోక్యం ఉంది (ఎఫెసీ. 2:12, 13; కొలస్సీ. 1:19–22). ఈ లక్ష్య సాధనకు కుమారుడైన దేవుడు శరీరధారియై

మనమధ్య నివసించాడు (యోహాను 1:14). సశరీరుడైన దేవుడు, దేవుడు – మానవుడై యుండి – ఆయన భూమిమీద జీవించిన దినాల్లో తన దేవత్వాన్ని ప్రదర్శించాడు.